సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 10 । డిసెంబర్ । 2023



స్వర్ణోత్సవాలకు విరాళం

రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జెడ్పీ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాలకు పూర్వ విద్యార్థులు సహకారం అందిస్తున్నారు. 8లో



రైతులూ.. అధైర్య పడొద్దు

పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య అన్నారు. 8లో



ఘనంగా అంబలం పూజ 8లో

సాక్షి,పాడేరు: స్థానిక మెయిన్‌రోడ్డు ఆస్పత్రి సెంటర్‌లో శనివారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజను ఘనంగా నిర్వహించారు.

మా కొద్దీ యువగళం!



లోకేష్ యువగళం పాదయాత్రకు ఆ పార్టీ నేతలే ఆసక్తి చూపడం లేదు. తమ నియోజకవర్గాల్లో వద్దు బాబోయ్ అంటూ వేడుకుంటున్నారు. పాదయాత్రకు జనం నుంచి పెద్దగా స్పందన లేకపోవడాన్ని గ్రహించిన ఆ పార్టీ నేతలు.. జన సమీకరణకు వచ్చే ఇబ్బందులను గ్రహించి తమ వద్ద వద్దంటూ తెగేసి చెబుతున్నారు. ఇక తన కొడుకు సీటు విషయంలో కినుక వహించిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు 'మా కొద్దీ యువగళం' అని స్పష్టం చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇక చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో పాదయాత్ర నిర్వహణకు ఎవరూ ముందుకు రాలేదని తెలుస్తోంది.

- యువగళం పాదయాత్ర తమ నియోజకవర్గాల్లో వద్దంటున్న తమ్ముళ్లు
- నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గంలో యాత్ర రద్దు
- పార్టీ వైఖరిపై అయ్యన్న కినుక, చేతులెత్తేసిన చోడవరం, మాడుగుల నేతలు
- చేసేదేమీ లేక రూట్‌మ్యాప్ మార్పు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

టీడీపీ నేత లోకేష్ యువగళం పాదయాత్రపై ఆ పార్టీ నేతలే పెదవిరుస్తున్నారు. తమ నియోజకవర్గాల్లో పాదయాత్ర అవసరం లేదని, రూట్ మ్యాప్ మార్చాలంటూ వేడుకుంటున్నారు. మొదటగా ప్రకటించిన షెడ్యూల్‌లో ఉన్న తమ నియోజకవర్గాలను తప్పించి, కొత్త రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని తేల్చిచెబుతున్నారు. పాదయాత్రకు జన సమీకరణ తమ వల్ల కాదని కొందరు అంటుంటే.. పార్టీ అధిష్టానం వైఖరిపై వ్యతిరేకతతో కొందరు ఆసక్తి చూపడం లేదు. ప్రధానంగా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అలకబూనడంతో నర్సీపట్నం నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర రూట్ మ్యాప్ మారినట్టు ఆ పార్టీలోనే చర్చ జరుగుతోంది. తన కుమారుడికి అనకాపల్లి ఎంపీ సీటుపై స్పష్టత ఇవ్వకపోవడంతో యువగళం పాదయాత్రకు ఆసక్తి చూపడం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయి. మరోవైపు చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు చెందిన నేతలు 'మా కొద్దీ యువగళం' అని తెగేసి చెబుతున్నట్టు సమాచారం. ఫలితంగా ఈ మూడు నియోజకవర్గాల్లో యువగళం పాదయాత్ర రద్దు అయినట్టు తెలుస్తోంది. తెలుగు తమ్ముళ్ల నిరాసక్తతో ఉమ్మడి విశాఖ జిల్లాలో యువగళం పాదయాత్ర రూట్‌మ్యాప్‌ను మార్చివేసినట్టు ఆ పార్టీ నేతలే పేర్కొనడం గమనార్హం.

సొంత నేతల నుంచే నిరాసక్తత!

వాస్తవానికి మొదటగా ప్రకటించిన షెడ్యూల్ మేరకు పాదయాత్ర ఉమ్మడి విశాఖ జిల్లాలో పాయకరావుపేట నుంచి కోటవురట్ల మీదుగా నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, అనకాపల్లి, పరవాడ, గాజువాక చేరుకొని, నగరంలోకి ప్రవేశించి, పెందుర్తి మీదుగా భీమిలి చేరుకోవాలి. తాజాగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 11న పాయకరావుపేటలో ప్రవేశించి యలమంచిలి, అనకాపల్లి, పరవాడ, గాజువాక మీదుగా నగరంలోకి ప్రవేశించనుంది. ఈ నెల 20 లేదా 21వ తేదీన భీమిలిలో ముగించాలని నిర్ణయించారు. ఇందులో నర్సీపట్నం, చోడవరంతో పాటు మాడుగుల నియోజకవర్గాలను తీసివేశారు.

ప్రధానంగా తన కొడుకు ఎంపీ టికెట్‌పై పదే పదే అడుగుతున్నప్పటికీ తేల్చకపోవడంతో పాటు కేవలం ఎన్నికలకు ఏడాది ముందు బయటకు వచ్చిన గంటాకు ప్రాధాన్యత పెరగడాన్ని అయ్యన్నపాత్రుడు తీవ్రంగా తప్పుపడుతున్నట్టు తెలుస్తోంది. అనకాపల్లి ఎంపీ టికెట్ ను తన కొడుకుకు కేటాయించాలని కోరినా పట్టించుకోకపోగా.. ఈ స్థానంలో అభ్యర్థి కోసం గంటా కొంతమందితో మాటా మంతీ సాగించడంపై అయ్యన్న తీవ్రంగా తప్పుపడుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు చోడవరంలో పాదయాత్ర నిర్వహణకు ఆ పార్టీ ముఖ్యులు ముందుకు రాకపోగా.. మాడుగుల నియోజకవర్గంలో అసలు నేత ఎవరనే చిక్కు వచ్చింది. అంతేకాకుండా అధికార వైఎస్సార్ సీపీ నిర్వహించిన సామాజిక బస్సు యాత్రకు జనం జేజేలు పలకడంతో ముఠాలతో కుస్తీ పడుతున్న టీడీపీ నేతల వైఖరితో ఈ నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహణ కష్టమని పార్టీ పెద్దలు కూడా భావించినట్టు తెలుస్తోంది.

పార్టీ వైఖరిపై కినుక !

వాస్తవానికి అనకాపల్లి ఎంపీ సీటుతో పాటు నర్సీపట్నం ఎమ్మెల్యే టికెట్ కావాలని అయ్యన్నపాత్రుడు పట్టుబడుతున్నారు. అయితే దీనిపై పార్టీ నుంచి సరైన స్పందన లభించలేదు. నర్సీపట్నం టికెట్ ఇస్తాం.. ఎంపీ టికెట్‌పై చూద్దామంటూ దాటవేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అనకాపల్లి ఎంపీ టికెట్ కోసం మాజీ మంత్రి గంటా అభ్యర్థులను అన్వేషిస్తున్నారు. ఒక ఎన్ఆర్ఐను బరిలోకి నిలిపేందుకు వెదకడంతో పాటు కొద్ది మందిని పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అయ్యన్నపాత్రుడు మండిపడుతున్నారు. అంతేకాకుండా నర్సీపట్నం నియోజకవర్గంలో కూడా కొద్ది మంది అసంతృప్తి నేతలను కలిపి పిక్నిక్ తరహాలో వన భోజనాలను గతంలో గంటానే వెనుక ఉండి నిర్వహించేలా చేశారనేది అయ్యన్న అభియోగం. ఈ విషయాన్ని కూడా పార్టీ అధినేత వద్ద ప్రస్తావించినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ గంటాను పిలిచి మందలించడం వంటిది చేయకపోవడం అయ్యన్నకు మరింత ఆగ్రహాన్ని తెప్పించిందనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎన్నికలకు ఏడాది ముందు మాత్రమే గంటా బయటకు రావడాన్ని అయ్యన్నపాత్రుడు బహిరంగంగానే విమర్శించారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోని నేతలను దూరం ఉంచాలని.. వారితో జాగ్రత్తగా వ్యవహరించాలని కూడా అయ్యన్న నేరుగా చంద్రబాబుకే స్పష్టం చేశారు. అయినప్పటికీ వైఖరి మారకపోవడంతో అలకబూనినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర నిర్వహణకు పెద్దగా ఆసక్తి చూపలేదని ప్రచారం జరుగుతోంది. మొత్తంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో యువగళం పాదయాత్ర అంటేనే ఆ పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారనే అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది.

నేడు త్రినాథ స్వాముల మేళా

సాక్షి,పాడేరు: కార్తీక మాసం నేపథ్యంలో స్థానిక ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని త్రిమూర్తుల విగ్రహాల వద్ద ఆదివారం త్రినాథస్వాముల సాముహిక మేళాను నిర్వహిస్తున్నామని ఆలయ దర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు తెలిపారు. లోక కల్యాణార్థం సత్యవరపు రాము,సునీత దంపతుల ఆధ్వర్యంలో సాయంత్రం నుంచి ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

భారీ అన్నసమారాధన

కార్తీకమాసం నాలుగో సోమవారం నాడు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు తెలిపారు. అన్ని వర్గాల భక్తుల సహకారంతో సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో జ్యోతిర్లింగాల ప్రదర్శన కూడా ఉంటుందని, అలాగే సాయంత్రం మహిళలకు గాజులు, పసుపు కుంకుమ పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అన్ని వర్గాల భక్తులు తరలిరావాలని ఆయన కోరారు.

పోస్టల్ బీమా పథకాలపై ప్రచారం



మారేడుమిల్లిలో పోస్టల్ బీమా పథకాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది

మారేడుమిల్లి : ప్రతి ఒక్కరు బీమా చేయడం ద్వారా ధీమాగా ఉండవచ్చనే నినాదంతో స్థానిక పోస్టల్ శాఖ సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. రంపచోడవరం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ తాతనాయుడు ఆధ్వర్యంలో పలు బీమా పథకాలపై శనివారం వారపు సంతో సిబ్బంది ప్రచారం నిర్వహించారు. వీటిపై మేళా నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది టీవీవీ సత్యనారాయణ, ప్రకాష్, సుకన్య, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

డాక్ సేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి

చింతూరు: మండలంలోని మల్లంపేట, వైరామవరం మండలం బొడ్డగండి, డొంకరాయి గ్రామాల్లో డాక్ సేవా కేంద్రాల నిర్వహణ నిమిత్తం తపాలాశాఖ నియామకాలు చేపట్టనుందని రాజమండ్రి డివిజన్ తపాలశాఖ సూపరింటెండెంట్ కోమల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత పొంది 18 నుం 40 సంవత్సరాల వయసు కలిగిన వారు ఎంపిక చేసిన గ్రామాల్లో డాక్ సేవాకేంద్రాల ఏర్పాటుకు అర్హులని పేర్కొన్నారు. కేంద్రం ఏర్పాటుకు తపాలా శాఖకు ప్రాథమికంగా రూ.5 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని ఆయన తెలిపారు. కేంద్రం నిర్వహణ కోసం దరఖాస్తుదారు తగిన వసతి చూపించాల్సి ఉంటుందన్నారు. తపాలశాఖ అధికారుల ఆమోదం పొందిన వ్యక్తులకు డాక్ సేవాకేంద్రం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఎంపికైన వారికి తపాలా శాఖ నుంచి ఎటువంటి జీతభత్యాలు చెల్లించబడవన్నారు. తపాలాశాఖ నిర్వహిస్తున్న కొన్ని సర్వీసులను చేపట్టడం ద్వారా నిర్వాహకులకు ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని గర్భం దాల్చడంపై ఫిర్యాదు

హుకుంపేట: ఇంటర్ విద్యార్థిని గర్భం దాల్చడానికి కారకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతి గృహ వార్డెన్ కన్యాకుమారి శనివారం తెలిపారు. ఇలా వుండగా తమ కుమార్తె గర్భం దాల్చి ప్రసవించిన ఘటనపై తల్లిదండ్రులు భీమన్న, కాంతమ్మ, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కారకుడిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

లభ్యం కాని మహిళ ఆచూకీ


- వెనుదిరిగిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు



కమల భర్త అప్పన్నతో మాట్లాడుతున్న అధికారులు

అనంతగిరి: మండలంలోని భీంపోల్ పంచాయతీ లువ్వాగెడ్డలో గల్లంతైన ముగ్గురిలో మహిళ ఆచూకీ శనివారం కూడా లభ్యం కాలేదు. గల్లంతైన ముగ్గురిలో ఇద్దరు ఆచూకీ మాత్రమే లభ్యమైంది. మిరియాల కమల కోసం ఏపీఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు మూడు రోజులుగా లువ్వా గెడ్డ నుంచి తాటిపూడి జలాశయం వరకు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయిన్పటికీ లభ్యం కానందున శనివారం సాయంత్రం వెనుదిరిగాయి. భార్య ఆచూకీ లభ్యం కాక ఆవేదనతో కాశీపట్నం వద్ద ఉన్న భర్త మిరియాల అప్పన్నను తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీవో శ్రీహర్షిత్, ఎస్‌ఐ కరక రాము కలిసి ధైర్యం చెప్పారు.

స్తంభించిన సెల్ సేవలు



రాజవొమ్మంగి : మండలంలోని లాగరాయిలో ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నుంచి సిగ్నల్స్ లేక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ పనిచేయక పోవడంతో లాగరాయి ప్రాంతాల వినియోగదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

లోక్ అదాలత్‌లో 17 కేసుల పరిష్కారం



అరకులో నిర్వహిస్తున్న జడ్జి శివకుమార్



అడ్డతీగలలో నిర్వహిస్తున్న జడ్జి ప్రవీర్ బాంజ్‌డియో

అరకులోయ టౌన్: స్థానిక ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17 కేసులు పరిష్కరించినట్టు ఇన్‌చార్జి జడ్జి ఎం. శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో రూ. 81800 అపరాధ రుసుం విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏపీపీ రమేష్, న్యాయవాదులు మురళీమోహన్, ప్రభాకర్, సింహాచలం, రత్నరాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డతీగలలో 14 కేసులు..

అడ్డతీగల: రాజీకి వీలైన కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక మార్గమని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి ప్రవీర్ బాంజ్‌డియో అన్నారు.స్థానిక కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 14 కేసులు పరిష్కరించినట్టు చెప్పారు. వీటిలో ఆరు క్రిమినల్ ,నాలుగు చెక్ బౌన్స్,నాలుగు సారా కేసులు ఉన్నాయన్నారు. న్యాయవాదులు కేఎస్‌వీ రమణ, డి.శ్రీధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులకు చుక్కలు చూపించిన గర్భిణి

- అధిక రక్తపోటుతో ప్రాణాపాయ స్థితి
- గుర్తించిన వైద్యాధికారి హిమబిందు
- వెంటనే మెరుగైన వైద్యసేవల నిమిత్తం ఆస్పత్రులకు తరలింపు
- తప్పించుకుని బయటకు వచ్చిన ఆమెను పట్టుకుని వైద్యానికి తరలించిన అధికారులు



చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చిన గర్భిణి వంతల మోతి

చింతపల్లి రూరల్: అధిక రక్తపోటుతో బాధపడుతున్న గర్భిణిని ఎట్టకేలకు ఆస్పత్రికి తరలించి సేవలు అందిస్తున్నారు. వివరాలిలావున్నాయి. గూడెంకొత్తవీధి మండలం ధారకొండ పీహెచ్‌సీ పరిధి సాదుపాకలులో గురువారం నిర్వహించిన ప్రత్యేక వైద్యశిబిరంలో అధిక రక్తపోటుతో బాధపడుతున్న గర్భిణిని వంతల మోతిని వైద్యాధికారి హిమబిందు గుర్తించారు. ఆమెను చింతపల్లి ఏరియా ఆస్పత్రికి పంపించగా అక్కడి వైద్యుల సిఫార్సు మేరకు ఆమెను నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆమెకు అక్కడ శుక్రవారం మధ్యాహ్నం వరకు చికిత్స అందించినప్పటికీ అధిక రక్తపోటు అదుపులోకి రాలేదు. వెంటనే ఆమెను కేజీహెచ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అక్కడికి వెళ్లేందుకు గర్భిణి, ఆమె భర్త సోనదర్ నిరాకరించారు. ఆస్పత్రిని బయటకు వచ్చి స్వగ్రామానికి పయనమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ధారకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి హిమబిందు చింతపల్లి వచ్చి కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు సమాచారం అందించారు. వారి ఆదేశాలతో ఎస్‌ఐ అరుణ్‌కిరణ్ గర్భిణి సెల్ నంబరు ఆధారంగా గ్రామ వలంటీర్ల సాయంతో వారు చింతపల్లి మండలం కందులగాది గ్రామంలో ఉన్నట్టు గుర్తించారు. శుక్రవారం 11 గంటలకు గర్భిణిని చింతపల్లి ఏరియా ఆస్పత్రికి వచ్చారు. వెంటనే ఆమెకు స్థానిక వైద్యాధికారి ఇందిరా ప్రియాంక వైద్యం అందిచారు. శనివారం మధ్యాహ్నం రక్తపోటు పెరగడంతో గర్భిణిని కేజీహెచ్‌కు తరలించేందుకు ప్రయత్నించారు. మళ్లీ గర్భిణి, ఆమె భర్త అక్కడి వైద్యులకు చెప్పకుండా బయటకు వచ్చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌ఐ అరుణ్‌కిరణ్, ఎంపీడీవో ఆశాజ్యోతి చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్సులో వారిని గుర్తించి స్థానిక ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని వారు కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే ఆస్పత్రి స్త్రీ వైద్యనిపుణురాలు సుధాశారదతో ఫోన్లో మాట్లాడారు. చింతపల్లి ఏరియా ఆస్పత్రిలోనే ఆమెకు మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ ఆదేశించారు.

వైద్యశాఖ పోస్టులకు దరఖాస్తుల వెల్లువ

- ఇప్పటికే 3,300 స్వీకరణ
- ఈ నెల 13 వరకు గడువు పెంపు



పాడేరు జిల్లా ఆస్పత్రిలో దరఖాస్తులు అందజేసేందుకు బారులు తీరిన అభ్యర్థులు

సాక్షి,పాడేరు: పాడేరులోని మెడికల్ కళాశాల,అనుబంధ జనరల్ ఆస్పత్రిలో భర్తీ చేయనున్న 41 కేటగిరిల్లోని 256 పోస్టులకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని అన్ని వర్గాల అభ్యర్థులు పాడేరు జిల్లా ఆస్పత్రికి స్వయంగా అందజేస్తున్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్న ఈ పోస్టులకు సంబంధించి శనివారం సాయంత్రానికి 3,300 దరఖాస్తులు స్వీకరించారు. వైద్య పోస్టులకు దరఖాస్తులు చేసుకుంటున్న అభ్యర్థుల సంఖ్య భారీగా ఉండడంతో జిల్లా ఆస్పత్రి ప్రాంగణం రద్దీగా ఉంటోంది. అభ్యర్థులు దరఖాస్తులు అందజేసేందుకు బారులు తీరుతున్నారు. పట్టణంలోని నెట్, జెరాక్స్ సెంటర్ల వద్ద దరఖాస్తుదారులతో సందడి నెలకొంది.

అభ్యర్థులు మోసపోవద్దు : మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతాదేవి

వైద్యపోస్టుల భర్తీ ప్రక్రియ కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జిల్లా సెలక్షన్ కమిటీ పారదర్శకంగా చేపడుతుందని పాడేరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.హేమలతాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిలోని 256 పోస్టులకు గాను అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఉద్యోగాల ఎంపిక మెరిట్, రిజర్వేషన్లు, రోస్టర్ ఆధారంగానే జరుగుతుందన్నారు. ఉద్యోగాల భర్తీలో ఎలాంటి ప్రలోభాలు ఉండవని, అభ్యర్థులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆమె సూచించారు.




దరఖాస్తు గడువు పెంపు

- ఈ నెల 13వతేదీ వరకు స్వీకరణ
- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతాదేవి

సాక్షి,పాడేరు: పాడేరు మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేయనున్న 256 పోస్టులకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 13వతేదీ సాయంత్రం వరకు పొడిగించామని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హేమలతాదేవి తెలిపారు. ఉద్యోగాల నోటిఫికేషన్‌లో ఈనెల 11వతేదీ వరకే దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నామన్నారు. అయితే ఇటీవల తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ సమస్య దృష్ట్యా దరఖాస్తులు స్వీకరణకు మరో రెండు రోజులు గడువు పెంచడం జరిగిందన్నారు.ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులంతా 13వతేదీ సాయంత్రం ఐదు గంటలలోగా పాడేరు జిల్లా ఆస్పత్రికి స్వయంగా అందజేయాలని సూచించారు.గడువు తరువాత వచ్చే దరఖాస్తులను తిరస్కరిస్తామని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

జంట హత్యల కేసులో ఇద్దరి అరెస్టు

- వివరాలు వెల్లడించిన చింతూరు సీఐ గజేంద్రకుమార్




వివరాలు వెల్లడిస్తున్న సీఐ గజేంద్రకుమార్

చింతూరు: మండలంలోని ఎర్రంపేటలో ఈనెల రెండో తేదీన జరిగిన శ్రీకాంత్, ప్రియాంకల జంటహత్య కేసుకు సంబంధించి చింతూరుకు చెందిన నాగ దుర్గాప్రసాద్, ఎర్రంపేటకు చెందిన మినప శ్రీనివాస్‌ను అరెస్టు చేసినట్లు సీఐ గజేంద్రకుమార్ శనివారం తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. నిందితులు దుర్గాప్రసాద్, శ్రీనివాస్, హతుడు శ్రీకాంత్ ముగ్గురు స్నేహితులని, నిందితులిద్దరూ శ్రీకాంత్ వద్ద కొంత సొమ్మును అప్పుగా తీసుకున్నారని సీఐ తెలిపారు.

కాగా దుర్గాప్రసాద్ భార్య ప్రియాంక, శ్రీకాంత్‌లు కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. తనవద్ద అప్పుగా తీసుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని శ్రీకాంత్ తరచూ నిందితులిద్దరినీ ఒత్తిడి చేస్తున్నాడని, దీంతో అతనిని హతమార్చాలని నిందితులిద్దరూ పథకం వేశారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల రెండో తేదీన ఎర్రంపేటలోని శ్రీనివాస్ ఇంటికి వచ్చిన శ్రీకాంత్, ప్రియాంకను దుర్గాప్రసాద్ ఇనుప రాడ్డుతో కొట్టి హతమార్చాడని, ఈ ఘటనలో శ్రీకాంత్ అక్కడికక్కడే మృతిచెందగా కొనవూపిరితో ఉన్న ప్రియాంక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆయన పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు బృందాలతో గాలింపు చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో శనివారం చట్టి జంక్షన్ వద్ద ఉన్నారన్న వారిద్దరు ఉన్న సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్‌ఐ శ్రీనివాసరావు, మోతుగూడెం ఎస్‌ఐ గోపాలరావు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 85209 24191 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

10-12-2023
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

స్వర్ణోత్సవాలకు విరాళం

రూ.1,02,001 అందజేసిన
2000–01 బ్యాచ్ విద్యార్థులు

రాజవొమ్మంగి: స్థానిక అల్లూరి సీతా రామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాల సందర్భంగా 2000–2001 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు శనివారం రూ. 1,02,001ల విరాళాన్ని అందజేశారు. ఈ నెల 16, 17 తేదీల్లో పాఠశాల స్వర్ణోత్సవాల నిర్వహణకు దాదాపుగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా సహకారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, స్వర్ణోత్సవ కమిటీ సభ్యులు శివరామచంద్రరాజు, అప్పారావు, పెరమాళ్లరాజు (శివాజీ), కృష్ణవర్మ, సూరిబాబు, రాజ్ బుంగా, నగేంద్రకుమార్, బషీర్, గుప్తా, కిషోర్, ప్రవీణ్, అకిమ్, భాను, శివకృష్ణ, శ్రీధర్ పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

TOUCHSTONE FOUNDATION
Required SR. EXECUTIVE / EXECUTIVES - ACCOUNTS.
Must have good knowledge on accounting and computer works. Experience in manufacturing industry is preferable. Qlf : B.Com/ M.Com/MBA/CAinter.
Work location @ Yendada Jn.
Salary will be based on experience.
Send us resume on 8367026787 / hrexe.tsf@gmail.com


Monomark Engineering (India) Private Limited

Experience Required in Ferro Silly Ferro Alloys Plant

Positions	Minimum Education	Minimum Experience Required
Head Production	BE Mechanical / B.Tech Mech.	12 +Yrs Ferro Alloys Plant Prefer Fesi plant
RMHS Incharge	BSC / Diploma Mechanical	Min. 6+years experience of material handling in process plant operation.
Laboratory Supervisor	MSC/ BSc in chemistry	5+years experience for BSc in laboratory (sampling, analysis of all rawmaterial and finish products) & 3+ years experience for BSc in laboratory
Production- Shift Superintendent	B.E/ B Tech/ B.Sc/ Diploma	Min. 6+ years for B.E/ B Tech & Min 8+ years for B.Sc/ Diploma with experience of Ferro Alloys plant (preferably FeSi plant) operation.
Mechanical Engineer	BE/B.Tech/ Diploma in Mechanical Engg	Minimum 6+yrs experience for BE /B.Tech in maintenance function of similar metallurgical plant (max 50%)
Electrical & Instrument Engineer	BE/B.Tech/ Diploma in Electrical &Electronics Engg +(11KV HT Supervisor License holder*)	Minimum 6 +yrs experience for BE/B.Tech in maintenance function of similar metallurgical plant (max 50%)
Production- Control Room supervisor	B.E/ B Tech/ B.Sc/ Diploma	Min 3+ years for B.E/ B Tech & Min 5 + years for B.Sc/ Diploma with experience of Ferro Alloys plant (preferably FeSi plant) operation.
Stroking car operator	ITI/10th pass	5+ years - for operation of forklift machine (03 tons capacity)
Utility Operators	Any Bachelor's Degree /Diploma/ITI	ITI with 6-8 years' experience OR Relevant degree/diploma with 4 years' experience in ferro alloy utility (cooling tower, compressors,dedusting system etc) operations 4-5 Years
Electrician	2 Years course in ITI-Electrical having 11KV HT wiremen License issued by state electricity board	6+ years hand on experince in Electrical maintenance of Ferro Alloy plants/ metallurgical plant that covers breakdown, PM, Predictive, CBM maintenance of Ferro Alloy plants

Interested Candidates may please send your updated resumes on:- r.trivedi@monomark.co.in
You may alternatively call on 9950097315 or 9928085239

పర్యాటక ప్రాంతాల్లో సందడే సందడి


వంజంగి కొండలపై ప్రకృతి అందాలను వీక్షిస్తున్న పర్యాటకులు


కొత్తపల్లి జలపాతం వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు


చాపరాయి ముఖద్వారం వద్ద పర్యాటకులు

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో వర్షాలు తగ్గడంతో పాటు పొగమంచు దట్టంగా కురుస్తుండడంతో పర్యాటక ప్రాంతం వంజంగి హిల్స్‌కు రెండు రోజుల నుంచి పర్యాటకులు తరలి వస్తున్నారు. వారాంతపు సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక ప్రాంతాలకు చెందిన పర్యాటకులు శనివారం భారీగానే వంజంగి హిల్స్‌కు తరలివచ్చి ప్రకృతి అందాలను వీక్షించారు. వేకువజామున సూర్యోదయం అందాలతో పాటు మంచు తెరలు, కొండల నిండా మేఘాల ప్రకృతి రమణీయ దృశ్యాలను తనివితీరా ఆస్వాదించారు. ఉదయం 11గంటల వరకు వంజంగి శిఖరాలపై సందడి చేశారు.

చాపరాయిలో..

దుంబ్రిగుడ: ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతానికి శనివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో చాపరాయిలో సందడిగా మారింది. అరకు–పాడేరు ప్రధాన రోడ్డు మార్గంలో ఇరువైపులా ఉన్న పొద్దుతిరుగుడు తోటల్లో ఫొటోలు తీసుకుంటూ జలపాతంలో స్నానాలు చేస్తూ కుటుంబ సమేతంగా సందడి చేశారు.

కొత్తపల్లి జలపాతం..

జి.మాడుగుల: మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొత్తపల్లి జలపాతానికి పర్యాటకులు భారీగా తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా నుంచి ప్రత్యేక వాహనాల్లో రావడంతో సందడి నెలకొంది. గంటల తరబడి స్నానాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు.

వరల్డ్ క్లాస్‌గా సింహాచలం రైల్వేస్టేషన్

- అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా రూ.20 కోట్లతో అభివృద్ధి
- సింహాచలం దేవస్థానం నమూనాతో నిర్మాణం
- రెండు వైపులా రూఫ్‌ప్లాజాలు
- సమీక్షించిన రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్


సింహాచలం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

గోపాలపట్నం: సింహాచలం రైల్వేస్టేషన్ రూపురేఖలు మారబోతున్నాయి. దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం దేవస్థానం విశిష్టత తెలియజేసేలా స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా రూ.20కోట్లతో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించనున్నట్లు వివరించారు. సింహాచలం రైల్వేస్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించి.. ఇక్కడి చేపట్టే అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. స్టేషన్ అభివృద్ధి ప్రణాళికను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని తిలకించారు. స్టేషన్ మొత్తం కలియతిరిగారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే పనులకు అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాచలం రైల్వేస్టేషన్ భక్తులకు అనుసంధానంగా ఉందన్నారు. స్టేషన్ ప్రవేశం వద్ద గాలిగోపురం మాదిరిగా నిర్మిస్తామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రూఫ్‌ప్లాజాలు ఏర్పాటు చేస్తామని, వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. స్టేషన్‌లో స్టాల్ ఏర్పాటు చేసి స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పుడున్న ఫుడ్ ఓవర్ బ్రిడ్జి తొలగించి 12 మీటర్ల వెడల్పు గల కొత్త వంతెన నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ రెండు ప్లాట్‌ఫాంలు ఉన్నాయని, మరో రెండు ప్లాట్‌ఫాంలు ఏర్పాటు చేస్తామన్నారు. సింహాచలంలో మరిన్ని రైళ్లు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో 15 రైల్వేస్టేషన్లను ప్రపంచస్థాయి వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంపీ జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్యే గణబాబు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, రైల్వే జీఎం మనోజ్ శర్మ, డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్, బీజేపీ నాయకులు దాడి పురుషోత్తమ రమేష్, బాల రాజేశ్వరరావు, జీసీ నాయుడు పాల్గొన్నారు.

సింహాచలం రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి ఇలా..

- స్టేషన్‌లో 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం
- విశాలంగా ప్రయాణికులు వేచి ఉండే గది, రిఫ్రెష్‌మెంట్ గదుల నిర్మాణం
- ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఏర్పాటు
- సింహాచలం దేవస్థానానికి వెళ్లే భక్తుల కోసం క్లాక్ రూమ్
- స్టేషన్ ప్రాంతంలో సెక్యూరిటీ ఏర్పాటు
- కొత్తగా బుకింగ్, విచారణ కౌంటర్లు
- పార్కింగ్ ప్రాంతాన్ని విస్తరించడం
- అదనపు ప్లాట్‌ఫాంల నిర్మాణం
- అధునాతన టాయిలెట్లు, లైటింగ్ సౌకర్యం

రైతులూ.. అధైర్య పడొద్దు

చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య

చింతూరు: పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ విషయంలో ఎవరూ అధైర్య పడొద్దని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య అన్నారు. మండలంలోని నిమ్మలగూడెం, కల్లేరు, కుయిగూరులో ఇటీవల తుపాను తాకిడికి దెబ్బతిన్న పంటలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. వ్యవసాయశాఖ ద్వారా వారం రోజుల్లో పంటనష్ట వివరాలను సేకరిస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టినట్టు తెలిపారు. మోతుగూడెంలో పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రోగులకు సకాలంలో వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. చింతూరులో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాన్ని పరిశీలించిన ఆయన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. చింతూరు మండలం గొందిగూడెంలో సమారిటన్ ఫర్ది నేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన తాత్కాలిక జీపీఎస్ పాఠశాలను పీవో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కంచర్ల సుజాత, వీఆర్‌పురం తహసీల్దార్ శ్రీధర్, ఎంఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పర్యాటకులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు

చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఆదేశం


బోట్ ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న పీవో కావూరి చైతన్య

వీఆర్‌పురం: పాపికొండల విహారయాత్రకు తరలి వచ్చే పర్యాటకులకు బోటులో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఆదేశించారు. మండల పరిధిలోని పోచవరంలో పాపికొండల బోటింగ్ ప్రదేశాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోట్ ధ్రువపత్రాలను పరిశీలించారు.అనంతరం పర్యాటకులతో నేరుగా మాట్లాడారు. బోటులో మరుగదొడ్లు లేవని, లైఫ్ జాకెట్స్ కొరత ఉందని, 11.00 గంటలకు వెళ్లాల్సిన బోటులు 12.00 గంటలకు బయలుదేరాయని వారు పీవో దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై ఆయన స్పందిస్తూ ఇక నుంచి ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని పీవో తహసీల్దార్ ఎన్. శ్రీధర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం ఇన్‌చార్జ్ మేనేజర్ సీహెచ్.రాజేష్ ,బోట్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక


సమావేశంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల

అడ్డతీగల: అడ్డతీగల గురుకుల పాఠశాలలో 1991–1998 మధ్య కాలంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు అపూర్వ కలయిక శనివారం నిర్వహించారు. ఎనిమిది బ్యాచ్‌ల విద్యార్థులు, వివిధ ఉద్యోగాల్లో స్థిరపడి ఎక్కడెక్కడి నుంచి రాగా వారికి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు ఈ అపూర్వ సమ్మేళనానికి తరలివచ్చారు. విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరికొకరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం వరకు సందడి చేశారు. అనంతరం అనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ఘనంగా అంబలం పూజ

సాక్షి,పాడేరు: పట్టణంలోని మెయిన్‌రోడ్డు ఆస్పత్రి సెంటర్‌లో శనివారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజ ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాల్‌గట్ రమేష్, తదితర భక్తులు అరటి దవ్వలతో పూజా మండపాన్ని, 18 మెట్లను అందంగా నిర్మించారు. వాటిలో అయ్యప్పస్వామితో పాటు పలు దేవతామూర్తుల చిత్రపటాలను ప్రతిష్ఠించి గురుస్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబలం పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప, భవానీ, శివ మాలధారులు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు జరిగాయి. అయ్యప్ప నామస్మరణతో మెయిన్‌రోడ్డు ప్రాంతం హోరెత్తింది. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Education

■ B.Ed. & M.Ed. Management Seats are Available. Interested Candidates can contact immediately. ✆ : 98665 60317, 97048 61374 [R-201]

■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veterenery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont ✆ : 73383 76874 [R-214]

DISTANCE EDUCATION

■ Open 10th, Inter, B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, Diploma, B Pharma, Dip B.Tech, Ph.D One Sitting LLB, Nursing 100% Pass. Ph : 97010 39939 [V- 797082]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5164]

Goods

SHOP FOR SALE

■ మధురవాడ D mart దగ్గరలో 160 Sqy. N/F, కమర్షియల్ షాప్ 900 Sft అమ్మకానికి కలదు. రేట్ – 1.80 Cr. ఫోన్ : 92478 97294, 96763 24178 [V- 11413]

Real Estate

■ Wanted Immediately Vizag City out rate, Semi Development (50% out rate & 50% Flats) Ph : 93951 11133 [V- 671]

■ గుంటూరు చుట్టుపక్కల గోరంట్ల, లాం, నల్లపాడు, JKCరోడ్డు, వెనిగండ్ల, పెదకాని, నంబూరు, కాజా, కొప్పురావూరు,మంగళగిరి, తాడికొండ, రాజధానిలో అన్ని వెంచర్ ప్లాట్లు కొనబడును. 9948779955 [G-7971]

VILLAS FOR SALE
2 & 3 BHK Duplex Villa for Sale in Villas Project at ANAKAPALLI
45&55 Lakhs Including GST
98480 39898
70138 77535

BUILDING & CONSTRUCTION

■ Individual / Duplex Houses and Apartments, Quality material తో Construtions చేయబడును. with in your Budjet. Ganga Constructions. ఫోన్ : 70934 61404 [V- 2596]

FLAT FOR SALE

■ Flat for sale : Res / Commercial 3 BHK, 1800 Sft. Furnished, 4th Floor, Opp : S.B.I. Ram Nagar, Vizag. Contact : 94403 46267 [V- 4193]

■ 2BHK 1090 & 1065 Sft. @ Kurmannapalem VUDA Phase-II, Park Facing Flats for Sale. Cont : 98482 67945, 94370 70145 [V- 5971]

■ 1600 Sft, New 3 Bed Room Flat, North facing, Lift, Car Parking at Lawsons Bay Colony, Vizag. Ph : 99492 92699 [V- 5137]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 94401 29192, 99087 18999. [C-1263664]

■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards, 13yrs old, Near NH-5, Laxminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8082]

FOR SALE

■ Villa 1700 sqft 3BHK for sale in Blue Marino Gated community, Chelapalauppada Bheemili rd. Ph: 9912517365 [WB-39705]

HOUSE FOR SALE

■ గోపాలపట్నంలో 3 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకం. మెయిన్ రోడ్డుకు 2nd బిట్టు, రెంటల్ ఇన్ కమ్ మంత్లీ 70,000/-, 2 BHK ఫ్లాట్స్ -3, డూప్లెక్స్ ఫ్లాట్, షాప్ సంప్రదించాల్సిన నెంబర్ : 80194 78868 [V- 11407]

LEASE

■ 400 గజాలులో సుజాతనగర్‌లో షెడ్ కలిగి క్లౌడ్ కిచెన్ / క్యాటరింగ్ అనువైన సామగ్రితో లీజుకు ఇవ్వబడును. మరియు గోడౌన్ లీజుకు ఇవ్వబడును. ఫోన్ : 63035 89284, 80190 01155 [V- 1332]

LAND FOR SALE

■ భోగాపురం ఎయిర్‌పోర్ట్, పోలిపల్లి వద్ద, NH-5 ఆనుకుని 871 చ.గ.లు, 2421 చ.గ.లు అమ్మకమునకు కలవు. సంప్ర।। 9014674355. [S-1192179]

■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు,ట్యాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్ : 9944131155. [HA-13212]

■ ఒక ఎకరా నుండి 200 ఎకరాలు వరకు మా వద్ద అమ్మకానికి భూములు కలవు. మరియు 40, 70, 120 ఎకరాలు మా సొంత ల్యాండ్ కలదు. స్థలాలు అమ్మబడును మరియు కొనబడును. 8790720043 [S-189729]

LAND FOR SALE & DEVELOPMENT

■ గజపతినగరంలో NH-43కి హైవేకు 100 మీటర్లు దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. లేదా డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును.సంప్ర : 83176 43885 [V- 797075]

PLOT FOR SALE

■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ।।గ।। & 150 చ।।గ।। అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 797074]

■ అచ్యుతాపురం – యలమంచిలి హైవేకి అతి దగ్గరలో అయ్యప్పస్వామి ఆలయం ఎదురురోడ్‌లో Opel Pride Park (VUDA అప్రూవ్) వెంచర్‌నందు S/F 250+250 చ।।గ।। స్థలం అమ్మకం. ఫోన్: 98483 89414 [V- 2289]

■ 200 Sq.yds South Facing @ Sai Hills Layout Phase - II Tata Cancer Hospital Back Side, Aganampudi 2 K.M From Highway. Ph : 92478 68617, 92936 590234 [V-674]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797390]

■ VUDA Approved 311 Sq.yds. 40x70 S.F, (33' Road). Clear Title, Kodandarama Layout, Timmapuram, Kapulauppada 500 Mtrs. from Beach Road. Brokers Excuse. Ph : 95915 97984, 85006 54961 [V- 1218279]

■ లంకెలపాలెం కమర్షియల్ సైట్ 455 గజాలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రక్కన సూటబుల్ ఫర్ లాడ్జి బ్యాంక్ & డిపార్ట్‌మెంట్ స్టోర్స్ గజం : 31,000/-. సంప్ర : 81213 99496 [V- 2888]

■ 167 Sq.Yards LIG Plot South Facing in Madhavadhara VUDA Layout for sale. Ph : 99490 29615, 99086 32413 [V- 797016]

■ సింహాచలం నందు 360 Sq.Yards స్థలం అమ్మకానికి కలదు. LRC Paid 30 Feet Road, Rs .Sqyards, 36000 సంప్ర: 9030335656, 8885133666 [C-777260]

SITE FOR SALE

■ Madhurawada Jathara 267 Sqy N/F, P.M.Palem Last Stop 311 Sqy N/F VUDA Approved Site's For Sale. Ph : 91825 65294 [V- 11314]

TO - LET

■ పెందుర్తి జంక్షన్, ఆనందపురం రోడ్డులో మంచి రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ అద్దెకు కలదు మరియు గొడౌన్, సిమెంట్, టైల్స్ వేరే ఇతర వ్యాపారములకు షాపులు అద్దెకు కలవు. ఫోన్ : 91004 36676 [V- 797066]

Services

AUTOMOTIVE

■ Caravan For Sales, Rent, Election Campaign, Events. Contact : 98858 84213, 76759 50509 [V- 11414]

BUSINESS OFFER

■ రన్నింగ్‌లో ఉన్న పెయింటింగ్ వ్యాపారం ఏషియన్ డీలర్‌షిప్‌తో 2 మిక్సింగ్ మిషన్లు, ఫర్నిచర్ సహా అమ్మబడును. కణితి రోడ్డు, గాజువాక, విశాఖపట్నం. ఫోన్ : 99660 86238 [V- 797083]

■ స్త్రీ/పు।। అన్ని జిల్లాల్లో జన జాగరణ ప్రోగ్రాం "నిర్వహిస్తూ నెలకు రూ. 25000/- ఆపైన ఫిక్స్‌డ్ జీతభత్యాలు పొందండి! ఫోన్: 7013544075, 7386275652 [H-793444]

FOOD

■ జీడిపప్పు : నాణ్యమైన (హై క్వాలిటీ) జీడిపప్పు తక్కువ ధరకే హోల్ సేల్‌లో అమ్మకం. ఫ్యాక్టరీ నుండి డైరెక్ట్ మీ వద్దకు లేదా ఇంటికి డెలివరీ. సీతమ్మధార. ఫోన్ : 93905 25488 [V- 11411]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

HOMOEPATHY

■ Astrohomoeopathy.in Fertility n Geriartics Speciality Kirilian aura Photography. Consultation by Appointment. Ph : 80193 23239 [V- 1778]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం।। వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797399]

■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం।। మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం।। హైవే ప్రక్కన. ఫోన్: 63046 41223 [V- 676]

SEPTIC TANK CLEAN

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఐరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని।।ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2284]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం।। Ex, 5 సం।। వారంటీ కలదు. [V-797080]

TAX CONSULTANCY

■ We Provide Services of GST, Income Tax Returns Accounting Works, All Type of Loans : MSS Associates. Ph : 93908 94368 [V-858]

Wanted

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు Recruitment Managers, Receptionist, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years Males & Females కావలెను. జీతం : 20k to 30k. Food & Accommodation కూడా కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V- 797029]

■ Join as LIC Agent అదనపు ఆదాయం కోసం అలోచిస్తే పని జరగదు. ప్రభుత్వరంగ సంస్థ LICలో ఏజెన్సీ తీసుకోండి. 30 సంవత్సరాల అనుభవంతో చెబుతున్నా.. మీ ఆదాయానికి నేను గ్యారంటీ. బొమ్మిడి సత్యనారాయణ : 98480 17499 [V-2288]

■ విశాఖపట్నం, అచ్యుతాపురంలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం. డ్యూటీకి 12,500/- 4 వీక్లీ ఆఫ్ + PF + ESI + ఫ్రీ రూమ్, Qul: 10th pass. ✆ 89779 37255, 63091 17778. [B-1263183]

■ సుజాతనగర్ Club lo Chicken రెస్టారెంట్‌లో వర్క్ చేయుటకు మాస్టర్ చెఫ్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 63005 48438 [V- 797084]

■ Wanted (Female Graduate as) Receptionist. The Mighty Homeopathy, F.No. 403, Above Vijaya Medical Center, Gurudwara, VSP. Ph : 93461 22199 [V- 776790]

■ Work From Home to Earn No Need Experience No Fee, No Target, Free Training Class Also Plz Cont : 72860 41784 [V-797026]

■ ఉద్యోగ అవకాశం : 28 సం।। పూర్తి చేసుకున్న మా సంస్థలో ఈ క్రిందినుదహరించిన ఉద్యోగాలు కల్పించబడును. మీరు పదవీ విరమణ చేసి ఉన్నారా, చిరుద్యోగులా, పార్ట్ టైం జాబ్ కోసం చూస్తున్నారా, గృహిణులా, వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం చూస్తున్నారా అధిక ఆదాయం పొందాలంటే వయో పరిమితి 30 సం।। పైబడి 1 సం।। అనుభవం ఉండాలి. మీ గత ఉద్యోగ అనుభవం బట్టి మీకు తగ్గ ఉద్యోగం / ఆదాయం ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. నెలసరి అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. ఇంటర్వ్యూలు ఈ రోజు & రేపు ఉంటాయి. ఫోన్ : 99854 61280 (S.V. Rao) [V-673]

■ A Reputed hydraulic industry requires for Vizag office. 1) Accountant - 3/4 yrs. Exp. (M/F) Tally, GST Cash book etc Knowledge. 2) Sale Engineer - 2/3 yrs. Exp. in industrial segment. 3) Resident Sales Engineers -3/4 yrs. exp. in industrial segment. located: Nellore / Kadapa. Please Apply with confidence to rgfluidvizag@gamil.com & can send your CV's to Whatsapp: 98480 12094. [V- 776863]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ।। వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

www.sakshi.com

■ Urgent Requirement of Field Officer to work in Security Agency. Cont: ✆ 8008 545 666, 751 9999 555 [B-788054]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-30 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 9281452830, 9281452840. [B-1255408]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి సూపర్ వైజర్స్, లేడి నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12568]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073 [HA-925]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత !!
సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

✦ అద్దెకు
✦ అమ్మకం
✦ రియల్ ఎస్టేట్
✦ ఫర్నీచర్స్
✦ ఆటోమొబైల్స్
✦ కంప్యూటర్స్
✦ సర్వీసెస్
✦ కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం